కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 26 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 326 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## శివరాత్రి జాతరకు...
## ముస్తాబైన వేములవాడ

ప్రారంభమైన జాతర ఉత్సవాలు



2

## ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా

సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన ఎంపి రఘునందన్ రావు సవాల్



2



# సభ్యత మరచి ప్రవర్తించిన జగన్

### గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైకాపా తీరు గర్హనీయం


### స్పీకర్ అయ్యన్న పాత్రుడు అసహనం

**అమరావతి ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** అసెంబ్లీలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండోరోజు సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యుల తీరును నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా అని నిలదీశారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని ఆక్షేపించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగడానికి వీల్లేదని.. ఇకనైనా జగన్ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఇదిలావుంటే 'సాక్షి' వీరిడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సాక్షి వీరిడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ సభా హక్కుల కమిటీకి రిఫర్ చేశారు.

# త్వరలో నిరుద్యోగ భృతి

## 6.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి

- స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు
- రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే పోటీ చేశాం
- తాజా పెట్టుబడుల ద్వారా ఐదు లక్షల ఉద్యోగాలు
- ఏటా 33 వేల కోట్ల పెన్షన్లు అందజేస్తున్నాం
- ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం
- ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమలు
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో సీఎం చంద్రబాబు



**అమరావతి ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీనీ తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా, అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా, పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. ఆరు వేలు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ..మిగతా 2లో

# పదవుల కోసం పార్టీలు మారి.. కాళ్లు పట్టుకోలేదు

- తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా..?
- హామీలను అమలు చేయమంటే వ్యక్తిగత విమర్శలు
- సీఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





**హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్)** రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో, జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండి పడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు.



## మరోసారి టెన్నెల్‌లోకి ర్యాట్ హోల్ మైనర్స్

### జీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ సాయం కోరిన రాష్ట్రం

- సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన 8 మందిని రక్షించేందుకు ప్రభుత్వం సహాయక చర్యలు
- రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు
- ప్రయోగాత్మకంగా ప్రమాద స్థలికి చేరుకునే అవకాశాలను పరిశీలించిన నేవీ, ఎన్డీఆర్ఎఫ్

**శ్రీశైలం, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్)** శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన 8 మందిని రక్షించేందుకు సహాయక చర్యలు మరింత ముమ్మరమయ్యాయి. నీరు, బురద రూపంలో అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ప్రభుత్వం అన్వేషిస్తోంది. సొరంగంపై నుంచి లేదా పక్క నుంచి లోపలికి వెళ్లే అవకాశాలపై జియాలాజికల్ సర్వే అఫ్ ఇండియా, ఎన్‌జీఆర్ఐ నిపుణుల సాయాన్ని కోరింది. వారి నివేదిక ఆధారంగా ముందుకు వెళ్లనుంది. ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్ ప్రయోగాత్మకంగా ప్రమాద స్థలికి చేరుకునే అవకాశాలను పరిశీలించి ఇవాళ నుంచి రంగంలోకి దిగనున్నారు. అడ్డంకిగా .మిగతా 2లో

## మత రాజకీయాలు తప్ప
# బీజేపీకి ఏమీ చేతకాదు

### ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల మాట ఏమైంది..?

### చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?

### మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేడు: సీతక్క



**హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మత రాజకీయాలు తప్ప బీజేపీకీ ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరా నికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువ కులకు జవాబు చెప్పుకోక ..మిగతా 2లో



## హైదరాబాద్ కేంద్రంగా లైఫ్ సైన్సెస్

### బయో ఏషియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, నిఘా న్యూస్)** ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా ..మిగతా 2లో

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని...
## కాంగ్రెస్ బీజేపీ కుట్రలు

హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్: కేటీఆర్



2

## మార్చి ఒకటిన...
## లక్ష రేషన్ కార్డుల పంపిణీ

మార్చి ఎనిమిది నుండి అన్ని జిల్లాల్లో కార్డుల పంపిణీకి శ్రీకారం



2




## మరోసారి టెన్నెల్‌లోకి ర్యాట్ హెూల్ మైనర్స్

మొదటి పేజీ తరువాయి...

టీబీఎం అవశేషాలు : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గంలో 8 మంది చిక్కుకున్న ప్రాంతానికి వెళ్లేందుకు ఎన్‌డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఇండియన్ నేవీ, ఇండియన్ ఆర్మీ, హైడ్రా, ర్యాట్ హెూల్ మైనర్స్ సహా పలు సహాయక బృందాలు లక్షిత ప్రదేశాన్ని చేరుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాయి. ఇప్పటి వరకూ పదమూడున్నర కిలోమీటర్ల వరకూ మాత్రమే సహాయక బృందాలు చేరుకోగలుగుతున్నాయి. అక్కడ ధ్వంసమైన టీబీఎం అవశేషాలు అడ్డంకిగా మారాయి.

**వెళ్లలేకపోతున్న సహాయక బృందాలు:**

పది నుంచి పదకొండున్నర కిలోమీటర్ల వరకూ రెండు అడుగుల ఎత్తులో నీరుంది. టీబీఎం మిషన్ దాటిన తర్వాత 100 మీటర్ల మేర లోతైన బురద పేరుకుపోయి ఉంది. అక్కడ వరకూ వెదురు బొంగులు, థర్మాకోల్ షీట్స్‌తో చేసిన ఫిషింగ్ బోట్లు ఉపయోగించి సహాయక బృందాలు వెళ్లగలుగుతున్నాయి. ఆ తర్వాత దట్టమైన బురద సుమారు ఆరేడు అడుగుల ఎత్తులో పేరుకుపోయి ఉంది. ఆ అడ్డంకిని దాటితేనే ప్రమాదానికి గురైన టీబీఎం ముందు భాగం, అందులో చిక్కుకుపోయిన 8 మందిని గుర్తించే అవకాశం ఉంది. ఆ ప్రాంతానికి సహాయక బృందాలు వెళ్లలేకపోతున్నాయి. పుషింగ్ కెమెరాలు, డ్రోన్లు, సిగ్నలింగ్ వ్యవస్థ ఎన్ని ఏర్పాట్లు చేసిన ఫలితాలు రావడం లేదు. ఇవాళ 40 మీటర్ల బురదను దాటి టీబీఎం వరకూ చేరుకోలేక పోయిన ర్యాట్ హెూల్ మైనర్స్ ఎలాగైనా అక్కడకు చేరుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఎన్‌జీఆర్ఐ నిపుణుల సాయం : ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకునేందుకు సొరంగం పై నుంచి కానీ, పక్క నుంచి గాని వెళ్లే మార్గాలను అన్వేషిస్తున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు ఇవాళ సహాయక బృందాలతో రెండు సార్లు సమీక్షలు నిర్వహించారు. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎన్జీఆర్ఐ నిపుణుల సాయాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. కొంత ఆలస్యమైనా ప్రాజెక్టును తిరిగి చేపట్టాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు వెల్లడించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయాలని భావించే వాళ్లు విమర్శలు మానుకోవాలన్నారు.

**సహాయక చర్యలపై సంతృప్తి**

సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన ఝూరండ్‌కు చెందిన నలుగురు కార్మికులు సందీప్ సాహు, జగ్తా జెస్ , సంతోష్ సాహు, అంజూ సాహు కుటుంబ సభ్యులు సైతం ఎస్ఎల్‌బీసీకి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన రోజునే తమకు సమాచారం అందిందని జిల్లా యంత్రాంగం అన్ని ఖర్చులు భరించి తమను ఇక్కడకు తీసుకువచ్చిందని చెప్పారు. కొనసాగుతున్న సహాయక చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లో 17 రోజుల తర్వాత 41 మందిని సురక్షితంగా సహాయక చర్యలు చేపట్టి రక్షించారని సహాయక చర్యలు సఫలమైతే తమ కుటుంబ సభ్యులు సైతం ప్రాణాలతో బయట పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుండటంతో రెస్క్యూ బృందాలు తప్ప ఇతరులకు టన్నెల్‌లోనికి ప్రవేశాన్ని నిషేధించారు.

## ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా

### ఎంపి రఘునందన్ రావు

**సిద్దిపేట ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా., ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు, పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు. కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు, ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టపడితే తాను ఆరేళ్లు వీరి కోసం కష్టపడతా నిరుద్యోగులకు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ కేంద్రంగా లైఫ్ సైన్సెస్

మొదటి పేజీ తరువాయి...

అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. మూడు వేల ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మిటలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. వీరీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నిరుద్యోగ భృతి

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిట్కెర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక, అన్న క్యాంటీన్లు మూసేశారని, ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలనడం సమంజసమ ప్రతిపక్ష హెూదా ఇవ్వాల్సింది మేం కాదు, ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే, గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రావిరీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ–4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20 లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా ఐదు లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం'అని సీఎం బాబు ప్రకటించారు.




## మార్చి ఒకటిన... లక్ష రేషన్ కార్డుల పంపిణీ

### మార్చి ఎనిమిది నుండి అన్ని జిల్లాల్లో కార్డుల పంపిణీకి శ్రీకారం

**హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం హైదరాబాద్– 285, వికారాబాద్ జిల్లా– 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా– 15 వేలు, నారాయణపేట జిల్లా– 12 వేలు, వనపర్తి జిల్లా– 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా– 13 వేలు, గద్వాల్ జిల్లా– 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా– 6 వేలు, రంగారెడ్డి జిల్లా– 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరు కాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## శివరాత్రి జాతరకు... ముస్తాబైన వేములవాడ

### ప్రారంభమైన జాతర ఉత్సవాలు



**వేములవాడ ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** ప్రముఖ శైవ పుణ్య క్షేత్రం వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మహా శివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి సందర్భంగా మూడు రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆచారంగా వస్తోంది. స్థానిక ఎమెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు పర్యవేక్షించారు. శివరాత్రి సందర్భంగా రాత్రి 9 గంటలకు నిశిపూజ, అనంతరం మహాశివరాత్రి పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మహాజాతర కోసం భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా రాజరాజేశ్వర స్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. యాత్రికుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్ట్యా మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలనే లక్ష్యంతో పనులను దాదాపుగా పూర్తి చేశారు. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. వివిధ ప్రాంతాలలో బాధ్యతలు కేటాయించారు. జాతర ఉత్సవాలలో పాల్గొనే భక్తుల వసతి సౌకర్యం కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఆలయ పారిశుధ్య సిబ్బందితోపాటు తాత్కాలికంగా ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య కార్మికులను రప్పించింది. చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది. పోలీసు అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ అధికారులతో పాటు రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, సెస్, ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, అగ్నిమాపక విభాగం తదితర ముఖ్య శాఖల అధికారులు ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఇబ్బంది లేకుండా జరగడానికి వీలుగా ప్రత్యేక అధికారులను నియమించి ప్రాంతాలు, అంశాల వారీగా బాధ్యతలు కేటాయించారు. యాత్రికులకు వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతరకు వచ్చే భక్తులకు సమాచారం తెలియడానికి వీలుగా పట్టణంలో పలు చోట్ల జాతర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు, చిత్రాలతో కూడిన మ్యాపుల ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేములవాడకు చేరుకోవడానికి వీలుగా ఆర్టీసీ సంస్థ హైదరాబాద్, వరంగల్, నర్సంపేట, కోరుట్ల మెట్‌పల్లి, ఆర్మూర్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కొండగట్టు తదితర ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది.

## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

మొదటి పేజీ తరువాయి...

మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా, పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు, ఎంత ఉపాధి కల్పించారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ, దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18 శాతం జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలు పెట్టలేని అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు, అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యావేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సర కాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బ తీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని కాంగ్రెస్ బీజేపీ కుట్రలు

### హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్

**హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని, రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు.



భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిట్కెనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే, ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు,ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

## ఈశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో...
# మహా శివరాత్రి జాగరణ



**రామంతపూర్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈశ్వర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ బుధవారం రామంతపూర్ వెంకటరెడ్డి నగర్ లో మహాశివరాత్రి జాగరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు కీసరి శంకర్ సుధగాని మల్లేష్ గౌడ్ పచ్చిమట్ల అనిల్ కుమార్ లు తెలిపారు. వెంకట్ రెడ్డి నగర్ బస్ స్టాండ్ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు అభిషేక కార్యక్రమం అనంతరం రాత్రి 8 గంటలకు జాగరణ (ఆర్కెస్ట్రా) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకము ఉంటుందని వెల్లడించారు. వెంకట్ రెడ్డినగర్, రామంతాపూర్ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సౌత్ జోన్ షూటింగ్ బాల్ అబ్జర్వర్‌గా పరుశ రాముడు



**కర్నూలు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మార్చి ఒకటవ తేదీ నుండి మూడవ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రం నల్గొండ పట్టణంలోని నలంద కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించబోయే నాల్గవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీల అబ్జర్వర్ గా పరుశ రాముడును నియమించారు. దానికి సంబంధించిన ఉత్తర్వులు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీత్ రాజ్ తోమర్ నుంచి ఉత్తర్వులు అందినట్టు ఆయన తెలిపారు. పరుశ రాముడు ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదాలో ఉన్నట్టు తెలిపారు. గతంలో ఏషియన్ వరల్డ్ కప్ షూటింగ్ బాల్ పోటీలలో భారత జట్టు మేనేజర్ గా వ్యవహరించినట్టు కూడా తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన



**నిజాంపేట్ ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ తల్లి లింగమ్మ(80) గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార లింగారెడ్డి పండరి రెడ్డి ఎంపీటీసీ లు రఘూత్తం రెడ్డి. ఈశ్వరప్ప మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పండుగు కిష్టయ్య జల శంకర్, నారాయణ రెడ్డి పొట్టి కృష్ణ ముదిరాజ్, బి రాజు మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మరుగుదొడ్ల కరువు

**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బైతి నవీన్**



**ముస్తాబాద్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వసతులు కరువయ్యాయని ప్రజా నాయకుడు బైతి నవీన్ సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వేసవి కాలం సమీపించడంతో నీటి కొరత ఏర్పడి తాగునీటికి మిగతా అవసరాలకు ఇబ్బందిగా ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. అలాగే పాఠశాలలో మూత్రశాలలు కరువయ్యాయని సరైన వసతులు లేక ఆడపిల్లలు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్ తో చర్చించామని, అలాగే జిల్లా విద్యాధికారికి పలుమార్లు ఫోన్ చేసి మెసేజ్ రూపంలో సమస్య సమాచారాన్ని తెలియజేసినా ఎలాంటి స్పందన రాకపోవడంతో మీ దృష్టికి తేవడంతో పాటు ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యపు వ్యవస్థపై చర్యలు తీసుకొని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

## కేటీఆర్ సేన అధ్యక్షులుగా వెంకటేష్

**సోషల్ మీడియా ఇన్చార్జిగా నాని**

**కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ ప్రకటన**



**ముస్తాబాద్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల నియోజకవర్గం కేటీఆర్ సేన సోషల్ మీడియా అధ్యక్షునిగా పరిధిపేట వెంకటేష్ అలాగే ఇన్చార్జిగా దేశెట్టి నానిలను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ నియమించారు. నూతంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్, నానీ మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఇట్టి అవకాశం కల్పించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సోషల్ మీడియా ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సోషల్ మీడియా కమిటీలు ఏర్పాటు చేస్తూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సోషల్ మీడియా వేదిక ద్వారా అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. అబద్ధపు హామీల పేరిట ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ప్రజలకు వివరిస్తూ మల్లొక సారి తెలంగాణలో కేసీఆర్‌ను ముఖ్య మంత్రిని చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.



**బడంగ్పేట్ మాజీ ఎంపిటిసి స్వర్గీయ గౌర వెంకటేష్ 11వ వర్ధంతి సందర్భంగా స్నేహితులతో కలిసి ఆయన కుటుంబ సభ్యులు నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో ఉన్న సుమారు 150 మంది అనాథలకు అన్నదానం నిర్వహించి, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.**

– బాలాపూర్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):

# చెంచుల అభివృద్ధికి నిధుల కొరత లేదు

### చెంచులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం

**శ్రీశైలం, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** నల్లమల అరణ్యంలోని చెంచుల అభివృద్ధికి నిధుల కొరత లేదని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం చెంచుల సంక్షేమం కోసం ప్రత్యేక కొత్త పథకం ఏర్పాటు చేసి వారి అభివృద్ధి, సంక్షేమం కోసం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శ్రీశైలం పాదయాత్రగా వెళ్ళుతూ నల్లమల అరణ్యంలోని చెంచుల రాజధాని పెచ్చేరువు చెంచుగూడెంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెంచు మహిళలు, గూడెం పెద్దలతో వారి సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్రూర మృగాలు, విష సర్పాల మధ్య కనీస వసతులకు దూరంగా బ్రతుకుతున్నామని, అటవీ అధికారుల వేధింపులు తొలగించాలని, ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణం పనులు చేయకుండా అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని, తదితర సమస్యలను వినతి పత్రం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి చెంచు మహిళలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ 20 రోజుల క్రితమే నంద్యాల పార్లమెంట్ పరిధిలోని చెంచులకు 600 లకు పైగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పక్కా గృహాలు మంజూరు చేయడం జరిగిందని, సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాలచెంచు గూడెంలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 4.40 కోట్ల తో తారు రోడ్డు మంజూరు చేయడం జరిగిందని, రూ. 1.50 కోట్ల నిధులతో ఈ గూడెంలలో విద్యుత్ సరఫరాకు నిధులు మంజూరు చేయించి కరెంటు పనులు పూర్తి చేశామన్నారు. చెంచు చిన్నారులను





బడులకు పంపించేందుకు, వారిలో అవగాహనా కల్పించేందుకు తాను చెంచు గూడెంలలో పర్యటన చేశానని ఆమె అన్నారు. గిరిజన పాఠశాలల్లోని సమస్యలు కూడా పరిష్కరిస్తాం అన్నారు. నంద్యాల జిల్లా లోని 46 చెంచు గూడెంలు అభయారణ్యం ( కోర్ ఏరియా ) నిషేధిత పరిధిలో ఉన్నాయని పులుల సంరక్షణతో పాటు చెంచుల అభివృద్ధి కూడా ముఖ్యమని, అటవీ చట్టాలకు లోబడి వారి అనుమతితో చెంచుల బాగుకోసం కూడా కృషి చేస్తాం అన్నారు. కొందరు అటవీ అధికారులు చెంచులను ఇబ్బంది పెడుతున్నారని తనకు ఫిర్యాదు రావడంతో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. శ్రీశైలం లోని ఐటీడిఏ ను ప్రక్షాళన చేసి, అక్కడ గిరిజనేతర ఉద్యోగులను తొలగించి గిరిజన ఉద్యోగులను మాత్రమే ఐ టీ డి ఏ లో విధులు నిర్వహించేలా చూడాలని ఎంపీ శబరి ని చెంచు గూడెం ల పెద్దలు కోరగా మీ డిమాండ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని పోతా అని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. గత వైసీపీ పాలనకన్నా మెరుగైన సేవలు చెంచులకు టీడీపీ ప్రభుత్వం అందిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.

## సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులు సంసిద్ధులై ఉండాలి






- **జనగామ జిల్లా డిఐఈఓ జితేందర్ రెడ్డి**
- **కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**
- **ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం**

**జనగామ, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ,జనగామ నందు చదువుతున్న ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోయే ఇంటర్ బోర్డు పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనగామ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో,సమయపాలన పాటిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలపై దృష్టి పెట్టి, సబ్జెక్టుల వారిగా ప్రణాళికను ఏర్పాటు చేసుకొని, ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా, ప్రశాంతతతో పరీక్షలు రాయాలన్నారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు విద్యార్థులు ఎప్పుడూ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఉత్తీర్ణత కోసం అధ్యాపకులు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, కాపర్తి శ్రీనివాస్, మహమ్మద్ ముక్తాదిర్, షహనాజ్ తారనం, సబిహా బేగం, తిరుమలేష్, శంకర్, ఇశ్రాత్ భాను, రేఖ, సమ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, మధు, సురేష్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిధాని వర్కర్స్ స్టాప్ యూనియన్ సమావేశం



**సంతోష్‌నగర్, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** మిధాని వర్కర్స్ స్టాప్ యూనియన్ సమావేశం సోమవారం రాత్రి కంచన్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగింది. గతంలో యూనియన్ లు పనిచేసిన నాయకులను నూతన కమిటీ ప్రతినిధులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మిధాని వర్కర్స్ స్టాప్ యూనియన్ అధ్యక్షులు శ్రీహరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాజీ యూనియన్ ఉపాధ్యక్షులు కేశవరం ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ మిధాని పబ్లిక్ సెక్టార్ తనకంటూ ప్రత్యేకతను సాధించుకుంటూ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు. ఎంతో పురోగతిని సాధించి అగ్రగామిగా నిలిచిన మిధానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి నాయకుని పై ఉందని సూచించారు. మిధాని వర్కర్స్ స్టాప్ యూనియన్ ప్రతినిధులు మిధాని అభివృద్ధి కోసం అప్పుడు, ఇప్పుడు కృషి చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. తాను ఉపాధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను వివరించారు. అనంతరం కేశవరం ఆంజనేయులు ను మిధాని వర్కర్స్ స్టాప్ యూనియన్ అధ్యక్షులు శ్రీహరి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిధాని వర్కర్స్ స్టాప్ యూనియన్ ప్రతినిధులు పర్వతాలు రెడ్డి బాల భాస్కర్ సురేష్ రమణ యాదగిరి పరంధామయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ మృతి పట్ల నేతల నివాళులు


**పలువురు రాజకీయ కుల సంఘాల నేతలు హాజరు**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ పాత్రికేయులు పోతురాజు రామకృష్ణ మాతృమూర్తి పోతురాజు లక్ష్మమ్మ, ఈనెల 10 వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ 16న మృతి చెందింది. సంతాప సభ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ లోని తమ స్వగృహంబున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్, ఎమ్మార్పీఎస్ నేత వనం నర్సింహా మాదిగ,క్యాసారం శంకర్ రావు మాదిగ, ప్రేమావతి పెట్ గ్రామ జైభీమ్ జైరామ్ సంఘం సభ్యులు గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, ఎడ్లకాడి అనిల్, అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరని ప్రసాద్,కోరని వరప్రసాద్ అడ్వకెట్, రాజేంద్ర నగర్ డివిజన్ భాజపా అధ్యక్షుడు జి.బాబురావు, రాజేంద్రనగర్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నేతలు భుజంగరెడ్డి, వెంకట్, బాలమురళి కృష్ణ, సుజీవన్ రెడ్డి, నర్సింహ, రవికుమార్, బుచ్చన్న, సతీష్, నర్సింహా, గణేష్, రాజేష్, వెంకటేష్, విజయ్, పలువురు అధికారులు, హాజరై ఆమె చిత్ర పటం వద్ద పుష్పాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రామకృష్ణ కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యాన్ని ఇచ్చారు. గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోతురాజు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించిన,ఓం సాయి భజన మండలి బృందం వారు ఎల్లమయ్య, శ్యామ్ కుమార్, అద్వర్యంలో ఆలపించిన గీతాలు అందరిని కంటతడి పెట్టించాయి.

## వైసిపి పునర్ వైభవానికి కృషి

**గోకవరం టౌన్ కన్వీనర్ బడితబోయిన చిన్నా**



గోకవరం, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోకవరం టౌన్ కన్వీనర్‌గా అధిష్టానం బడిత బోయిన చిన్నా ను నియమించిన విషయం తెలిసిందే. కావున ఈ సందర్భంగా బడితబోయిన చిన్నా మాట్లాడుతూ నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చి టౌన్ కన్వీనర్ గా నియమించిన జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం, తోట శ్రీరాంజీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అలాగే నన్ను బలపరిస్తూ, వెన్నుదన్నుగా నిలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గోకవరం మండల పార్టీ శ్రేణులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పార్టీ పునర్ వైభవానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పొరపాట్లకు తావు లేకుండా పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకు పోతానని అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తానని మాట్లాడారు. నాతోపాటు అనుబంధ విభాగాల నియోజకవర్గ కన్వీనర్లుగా నియమితులైన గుల్లా ఏడుకొండలు, బూలా అబ్బులు, సయ్యద్ షేర్ అలీషా, తుర్రం సత్యవతి, గోకాడ చిట్టిబాబులకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అన్నారు.

# ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీలో... రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

**సోమవరం గ్రామ వ్యవసాయ సహాయకులు కిలపర్తి**



**జగ్గంపేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల లబ్ధి పొందాలంటే ప్రతి రైతు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీలో పేరు నమోదు చేసుకోవాలని కిర్లంపూడి మండలం సోమవారం గ్రామ వ్యవసాయ సహాయకులు కిలపర్తి సందీప్ కుమార్ తెలిపారు. ప్రతి రైతు ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా పుస్తకం,పట్టాదారు పాస్ పుస్తకం నకలుతో పాటు మొబైల్ నెంబర్ ను రైతు సేవా కేంద్రానికి తీసుకొని వెళ్ళాలని ఆయన సూచించారు. కిర్లంపూడి మండలం వ్యవసాయ అధికారిని జోకా అమృత ఆధ్వర్యంలో మండలంలో ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని రైతులందరూ తమ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని మన గ్రామ రైతు సహాయ కేంద్రంలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. నమోదు కాని పక్షంలో పథకాలు లబ్ధి పొందలేరన్నారు. ప్రతి ఒక్కరూ రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటు పంటల భీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ,రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ,పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే అవకాశం ఉంటుందని సందీప్ కుమార్ తెలిపారు.

## ఓల్డ్ విలేజ్ లో త్వరలో సిమెంటు రోడ్లు

**నాచారం కార్పొరేటర్ శాంతి**



**నాచారం, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** నాచారం ఓల్డ్ విలేజ్ లో మిగిలిన సిమెంటు రోడ్లు తొందరగా వేయాలని నాచారం ఓల్డ్ విలేజ్ స్థానికులు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిని కలిసి వినతి పత్రం అందజేశారు. సీసీ రోడ్లను పూర్తిస్థాయిలో వెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇదివరకే నాచారం ఓల్డ్ విలేజ్ లో సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో కొన్ని రోడ్లు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన రోడ్లు కూడా తొందర్లోనే వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, లాలయ్య ,కృష్ణ గౌడ్ , భరత్, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, విట్టల్ యాదవ్, లడ్డు, శివరాం, హరిప్రసాద్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

- **రాష్ట్రంలో యువతకు పెరిగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు**
- **ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం**



**జగ్గంపేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు తెలిపారు. జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశాలతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖరంకు వెయ్యాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేతనారాలోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాష్ట్ర అభివృద్ధి కోసం, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా 8 నెలల కాలంలో రాష్ట్రానికి నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని కొండబాబు వెల్లడించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. అనంతరం నమూనా బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.

## సిఐ కి శుభాకాంక్షలు తెలిపిన కూన సత్యం గౌడ్



**కూకట్ పల్లి ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్)** కె.పి.హెచ్.బి కాలని నూతన సిఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలని పిఎస్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం లో సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూన సాయి తేజ గౌడ్ పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**రైతులకు పథకాలు అందించేందుకు అధికారులు సహకరించాలి**

**నారాయణపేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ప్రభుత్వం అమలు చేసే పథకాలను రైతులకు చేరే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ లోకల్ బాడీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరెట్ వీడియో కన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీఎం కిసాన్ కోసం పోర్టల్ లో నమోదు చేసుకున్న రైతుల వివరాలను వెరిఫై చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ కేవైసీ చేసుకోని రైతులను ఈ కేవైసీ చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆధార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. క్రాప్ బుకింగ్ గురించి మాట్లాడుతూ జిల్లా లో పంటల నమోదు 28 శాతంగా నమోదు జరిగింది. పంటల నమోదును ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతు భీమా డెత్ రికార్డు 4 రోజుల్లోగా చేయాలని అదే విధంగా డాక్యుమెంట్స్ 5 రోజుల్లోగా పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. రైతు భీమా క్లెయిమ్ లు త్వరగా చేయాలని, నామినీ అకౌంట్లలో డబ్బులు జమ చేయబడుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతు భరోసా నందు డి బి టి కేసులు త్వరగా కరెక్ట్ చేసి అకౌంట్ నంబర్లను రైతు భరోసా పోర్టల్ నందు నమోదు చేయాలని సూచించారు.

## చిన్ననాటి స్నేహితుడికి గాదరి కిషోర్ నివాళులు



**అనంతగిరి, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన పూసపాటి వీర నరసింహారెడ్డి ఈనెల 19 వ తారీకు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గాదరి కిషోర్ కుమార్ మంగళవారం వీర నరసింహారెడ్డి స్వగృహానికి వచ్చి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వీరయ్య అయితబోయిన వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడు అఫ్జల్ మట్టపల్లి పుల్లయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ మట్టపల్లి సంధ్యా, సైదులు మండల ఎస్టీస్ సెల్ అధ్యక్షుడు భూక్యా బోస్ రాజమోహన్ రెడ్డి ప్రచార కార్యదర్శి ఎస్ డి సైదా, మాజీ ఉప సర్పంచ్ ఎస్.కె కమల్ లకారం గోవర్ధన్ రెడ్డి బెల్లంకొండ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మీదుగా నిర్మిస్తున్న... జాతీయ రహదారి పనులను పరిశీలించిన కలెక్టర్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని, జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మరియు నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు, మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

## మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా విజయలక్ష్మి



**మేడ్చల్, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా వంగిరాబాద్ గ్రామానికి చెందిన సుక్క విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ గా కర్ణాటం స్వప్న నియమించబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అధేవిదంగా ఎల్లవేళలా పార్టీ కోసం కష్టపడుతూ, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## తరగతి గదుల కోసం స్థల పరిశీలన



**ధర్మపురి, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ.ప్రవీణ్ కుమార్ సందర్శించారు. పాఠశాలకు నూతనంగా మంజూరైనా అదనపు తరగతి గదికి పంచాయితీ రాజ్ డి.ఇ రాజమౌళి, ఏ.ఇ రాజశేఖర్ లతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులను భోజన రుచులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్‌ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను, సానిటేషన్ ను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య,ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, గ్రామ పంచాయితీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులకు... పరిష్కారం కాని సమస్యలే ప్రధానాంశం

**సమస్యల పరిష్కారం కాలేదన్న ఆగ్రహంతో ఉన్న పట్టభద్రులు**



కాంగ్రెస్ అభ్యర్థి అలఫోర్స్ నరేందర్ రెడ్డి



బిజెపి ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డి



ఎమ్మెల్సి అభ్యర్థి ప్రసన్న హరి క్రిష్ణ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, అభ్యర్థులు కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ సమస్యలకు ఇప్పటికీ పరిష్కారం దొరకలేదని ఆగ్రహంతో ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు గతంలో ఉపాధ్యాయుల కోసం పోరాటం చేయలేదనే వాదన బలంగా వినిపిస్తోంది.

**ప్రచారంలో వెనుకబడిన అభ్యర్థులు..**

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థిపై అసంతృప్తి బలంగా వ్యక్తమవుతోంది. ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమకు మద్దతు ఇస్తారని ఆశించిన కాంగ్రెస్ అభ్యర్థికి మిశ్రమ స్పందన లభిస్తోంది. బీజేపీ అభ్యర్థి పార్టీ క్యాడర్ నుంచి తగినంత సహాయమందుకోవడం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్రచారం కోసం తక్కువ సమయం ఉండటంతో అభ్యర్థులు రాత్రింబవళ్లు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు పంపిణీ జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ, అభ్యర్థులపై అసంతృప్తి క్రమంగా పెరుగుతోంది.

**సిపిఎస్ రద్దు - ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్**

2004లో ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరకాంట్రిబ్యూటరీ పెన్షన్ (సి పి ఎస్ ) రద్దు కోసం ఉపాధ్యాయులు 21 ఏళ్లుగా పోరాడుతున్నారు. కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఈ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పందించినా, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు తగిన ఫలితాలు రాలేదని వారి వాదన.

**డిఎ పెండింగ్‌పై ఉపాధ్యాయుల ఆగ్రహం**

తెలంగాణలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే అత్యధికంగా 5 డిఎలు పెండింగ్‌లో ఉన్నాయి. 2023 పి ఆర్ సి ఇంకా అమలు కాకపోవడం ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తిని రేపుతోంది. రిటైర్డ్ ఉపాధ్యాయులకు జిపిఎస్ బిల్లులు, పెండింగ్ బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదు. 10 నెలలుగా వైద్య బిల్లులు, సెలవుల బిల్లులు ఇంకా మంజూరు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేట్ ఉపాధ్యాయుల నిరసనలు**

ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులు తమ వేతన శ్రేణులను అమలు చేయాలని, సేవా నిబంధనల్లో స్పష్టత తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉండటం ఏమ్మెల్సి ఎన్నికల్లో ఓటర్ల వైఖరిపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

**ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ**

ఎన్ని హామీలు ఇచ్చినా, ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మ్మెల్సీ అభ్యర్థుల గెలుపు అనిశ్చితంగా మారింది. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో ఊహించడం కష్టమైపోయింది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు తమ విజయంపై అనిశ్చితిలో ఉన్నారు.ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలు హైవోల్టేజ్ రాజకీయాలకు వేదిక కావడం ఖాయం.

## ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పటిష్ట బందోబస్తు

**● పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ఎస్ ఆక్ట్ 144 సెక్షన్ అమలు ● ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్నసిరిసిల్ల, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. సిరిసిల్ల, తంగలపల్లి, చందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 27 వ తేదీన జరుగు ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఏర్పాటు చేసిన 41 పోలింగ్ కేంద్రాలో 23,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేల పోలింగ్ పక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని పోలీస్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 బి ఎన్ ఎస్ ఎస్, ఆక్ట్ 144 సెక్షన్, అమలులో ఉంటుందని, 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని,ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. ఎస్పీ పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,రూరల్ సిఐ మొగిలి, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని... ఘట్కేసర్ ఎంపిడిఓ కార్యాలయానికి మార్చాలి

**ప్రిన్సిపల్ సెక్రెటరీకి వినతి పత్రం అందజేసిన మామిళ్ళ ముత్యాలు**



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయాన్ని ఘట్కేసర్ ఎంపీడీవో కార్యాలయానికి మార్చాలని ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘట్కేసర్ పేరు చాలా పెద్దది కొన్ని దశాబ్దాలుగా ఘట్కేసర్ మండలంగా చుట్టుపక్క గ్రామాలకు ఎన్నో సేవలు అందించిన ఈ ఘట్కేసర్ గ్రామపంచాయతీ నుండి నేడు మున్సిపాలిటీగా ఎదిగింది. కానీ మున్సిపల్ కార్యాలయానికి సరిపడే కార్యాలయము లేక పోవడం సంబంధిత అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, సానిటరీ డిపార్ట్మెంట్, తదితర కార్యాలయాలకు గదులు భవనాలు లేక గత కొంతకాలంగా నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ప్రిన్సిపాల్ సెక్రటరీకి, సీఎండిఎ అధికారులకు ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ల ముత్యాల యాదవ్ ఓ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు దేవేందర్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు ,సెక్రటరీ శశిధరన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎంసిఏ క్రైస్తవ సేవా సంస్థ అధినేత అరెస్టు అక్రమం

**క్రైస్తవ ధర్మ ప్రచార సమితి పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేము మత్తయ్య**



**హైదరాబాద్, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** కొందరు వై ఎం సి ఏ షాపుల కిరాయి ఎగవేతదారులు కోర్టును తప్పుదోవ పట్టించి , క్రైస్తవేతరులతో కలిసి వై యం సి ఎ అభివృద్ధిని అడ్డుకొని, క్రైస్తవుల సౌకర్యం కోసం పార్కింగ్ సదుపాయం ఏర్పాటులో భాగంగా చేస్తున్న వై యం సి ఎ మేనేజ్మెంట్ పై తప్పుడు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ అధికారిక లీజు నిర్వహణ హక్కుదారులు, వైఎంసిఏ అధ్యక్షులు జయకర్ డానియల్, లేనార్డ్ తదితరులపై తప్పుడు కేసులపై పోలీసులు అరెస్టు చేయడం దారుణం. ఈ విషయంలో రేవంత్ రెడ్డి అనుచరులు, హిందూ సంస్థల వ్యక్తులు కుట్రలు చేయడాన్ని క్రైస్తవ దర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య తీవ్రంగా ఖండించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా సేవాకార్యక్రమాలు, చర్చిలు , క్రైస్తవ సంస్థలకు, క్రీడలు , విద్యా , వసతి సౌకర్యాలను కుల మతాలకు అతీతంగా అందిస్తున్న క్రైస్తవ సంస్థ వై ఎం సి ఏ నిర్వాహకులైన దళిత క్రైస్తవులను ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా చట్ట విరుద్ధంగా, నిర్దాక్షిణ్యంగా హైదరాబాద్ పోలీసులు రిమాండ్ చేయడాన్ని ఆయన ఖండించారు. తప్పుడు సెక్షన్లపై కేసు నమోదు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం, మైనారిటీ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి క్రైస్తవులకు క్షమాపణలు వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అత్యుత్సాహం పోలీస్ అధికారులను సిపి హైదరాబాద్, డిసిపి సికింద్రాబాద్, ఎసిపి, సి ఐ గోపాలపురం పోలీసులను సస్పెండ్ చేయాలని జెరూసలేము మత్తయ్య డిమాండ్ చేశారు.

## ఆటో డ్రైవర్లకు జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్



నారాయణపేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం ఎస్పీయోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ప్యాసింజర్ల వద్ద ఎక్కువ చార్జ్ తీసుకోవడం జరుగుతుందని నా దృష్టికి వచ్చినందున ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్రంలో ఒకే రేటు పై డబ్బులు తీసుకోవాలని సూచించారు. ఇకనుండి త్వరలో ప్రతి ఒక్క ఆటోకు ఆటో కోడ్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆటోలలో స్కూల్ పిల్లల్ని లేదా ప్యాసింజర్లను, కూలీలను పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ ధరించాలని, సరే బజార్ తో పాటు పట్టణంలోని రద్దీ గల ప్రాంతాలలో ఎక్కడ రోడ్డుపై ఆటోలు ఆపి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదని సూచించారు. టౌన్ లో రాష్ డ్రైవింగ్ చేయరాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని వారికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా డ్రైవర్లకు టౌన్ లో డ్రైవింగ్ చేసే సమయంలో ఏమైనా సమస్యల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వారు సరఫ్ బజార్ రోడ్ కి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఎస్పీ ని కోరారు. ఎస్పీ అందుకు సరబ్ బజార్ వన్ వే చేయడం జరుగుతుందని ఎవరైనా వెళ్లాలనుకుంటే ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి సరబ్ బజార్ రోడ్లోకి వెళ్లవచ్చు కానీ మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్ కి వెళ్లడానికి వీల్లేదని సూచించారు. వన్ వే ఆ రూట్లో వెళ్లడానికి అవకాశం ఇచ్చినందున ఎస్పీ కి ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఆర్ టి ఓ మేఘ గాంధీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకుండా ఎదురుదాడి చేస్తున్న కాంగ్రెస్



**బాలాపూర్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ఎదురు దాడి చేస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని బీజేపీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మెదక్ జిల్లా ఆందోల్ నియోజవర్గంలోని రేగోడు మండలంలోని లింగంపల్లి, కొండాపూర్, పోచారం, మర్పల్లి, ఇటిక్యాల తదితర గ్రామాల్లో బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం స్థానిక నాయకులతో కలిసి పట్టపద్రుల ఓటర్ల కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలిచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయమంటే బీజేపీపై చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డాడు. యువతకు నిరుద్యోగ భృతి, మహిళల స్కూటీలు, మహిళలకు ఇస్తా అన్న 2,500 ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే కేసీఆర్, కేటీఆర్ హరీష్ ల అక్రమాలపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ గడ్డమీద తెలంగాణ ప్రకటించి యూటర్న్ తీసుకున్న కారణంగానే 12 వందల తెలంగాణ బిడ్డలు బలి అయ్యారని, సోనియా గాంధీ బలి దేవతగా మిగిలారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులపై తుపాకి ఎక్కు పెట్టి బెదిరించి తెలంగాణ ద్రోహిగా మిగిలారన్నారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, సతీష్ గౌడ్, వీరన్న, ప్రభాకర్ యాదవ్, దత్తు, అనీల్, నవీన్, చందు, జగన్, విఠల్, ఆర్ శేఖర్ రెడ్డి నర్తే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని బీజేపీ వినతి



**మేడ్చల్, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు అత్వెల్లిలో ఉన్న డంపింగ్ యార్డు లను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్వెల్లి లో పాత గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 2,3 వార్డులో ఇరువైపుల డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసి మేడ్చల్ పలు ప్రాంతాల్లో నుండి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని,ఇప్పుడు అది పెద్ద మొత్తంలో డంపింగ్ యార్డుగా ఏర్పడి అక్కడి చెత్తను తగలబెట్టడం వలన చుట్టూ ప్రక్కల ఉన్న ప్రాంతాలలో విష కాలుష్యంతో కూడిన పొగ వ్యాపించి ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు తో తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయని అన్నారు.ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డంపింగ్ యార్డులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాకట ప్రేమ్ దాస్, ఈశ్వర్ కుర్మా, రాగం అర్జున్, జాకట బాబు రాజు (జేబీఆర్) గౌలికర్ మహేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహామ్మాయి దేవాలయంలో పూర్ణాహుతి,అన్న ప్రసాదం



**ఉప్పల్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో వార్షికోత్సవ కార్యక్రమాల సందర్భంగా మంగళవారం పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను, పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి, పురుషోత్తం, శ్రీధర్, రాజ మల్లేశ్ చారి, శామీర్ పేట హనుమంతు రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావయ,మామిల్ల బాల్ రాజు శ్రీనివాస్, మల్లేశ్, మహేష్, సంతోష్, సాయి,శివ,ఉపేందర్,దువ్వల రమేశ్, శ్రీకాంత్ చారి, పాపయ్య గౌడ్,బుడిగె మల్లేశ్,ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్, మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ, మోహన్ రెడ్డి, పసుపు లేటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్, సాయిరాం, గౌతమ్ చారి,సంతోష్ కుమార్, అశోక్ గౌడ్ లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నక్క ప్రభాకర్ ను కలిసిన ఆర్‌టిఏ సభ్యులు జైపాల్ రెడ్డి



**శామీర్‌పేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టి ఎ)మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా నక్క ప్రభాకర్ గౌడ్ ను మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టీ ఎ) మెంబర్ గా నియమితులైన భీమిడి జైపాల్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు టీఆర్ రవీందర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శశాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలకుర్తి భాను చందర్, కత్తి భరత్ ఉన్నారు.

# పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి



**బిక్కవోలు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం మండల కేంద్రమైన బిక్కవోలులో ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా శ్రీ ప్రజ్ఞ జూనియర్ కాలేజీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలసి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఏడు నెలలుగా చేసిన అభివృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర%శీ%కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు గ్రామఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లాజిస్టిక్స్ కమిటీ సభ్యునిగా రావాడ నాగు



**పెదపూడి, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన రావాడ నాగు నీ మార్చి 14న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు లాజిస్టిక్స్ కమిటీ సభ్యునిగా నియమించినట్లు అధిష్టానం లేఖను విడుదల చేసింది రావాడ నాగు ప్రస్తుతం అనపర్తి నియోజకవర్గం సమన్వయకర్తగా చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు లాజిస్టిక్ కమిటీ సభ్యునిగా నియమితులు అవ్వడంతో జనసేన కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం రేకెత్తింది రావాడ నాగు కి జనసేన కార్యకర్తలే కాక ఎన్డీఏ కూటమి నాయకులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఊలపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**బిక్కవోలు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో మౌర్య హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకులు తొండాపు సురేష్ కుమార్ రెడ్డి గ్రామ యువ నాయకుడు అశోక్ గ్రామ సర్పంచ్ బండారు రమ్య శివ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరానికి సహకరించిన మౌర్య హాస్పిటల్ యజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రోగులకు ఉచిత మందులు పంపిణీ గావించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చౌదరి ఎన్డీఏ కార్యకర్తలు పురం కుమార్ మద్దూరి వీరబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ గౌర వెంకటేష్ 11వ వర్ధంతి

**బాలాపూర్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడన్ పేట్ కు చెందిన మాజీ ఎంపీటీసీ స్వర్గీయ గౌర వెంకటేష్ 11 వర్ధంతిని మంగళవారం బడంగ్ పేట్ గ్రామస్తులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్నగంటి అర్జున్, సీనియర్ నాయకులు లిక్కి కృష్ణారెడ్డి, సామ సంజీవరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌర వెంకటేష్ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారన్నారు. గ్రామానికి ఆయన చేసిన సేవలు నెమరువేసుకున్నారు. పార్టీలకతీతంగా గ్రామంలో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికుడ యాదగిరి, రాళ్ళగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు మహిపాల్, చిత్రం శ్రీను, గట్టు బాలకృష్ణ, రాకేష్, శ్రీకాంత్, సాయి, రమకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం

- రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న జర్నలిస్ట్ లకు స్థలాలు ఇవ్వాలన్న డిమాండ్
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమయ్య, బసవ పున్నయ్య



**హైదరాబాద్, ఫిబ్రవరి25(నిఘా న్యూస్):** హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (రిజిస్టర్డ్ నెంబర్ బి 2794) (హెచ్ యూజే –టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధం ) సభ్యత్వ నమోదు కార్యక్రమం హైదరాబాద్ బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వికే)లో మంగళవారం ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెచ్ యూజే అధ్యక్షుడు బి అరుణ్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. పలువురు జర్నలిస్టులకు హెచ్ యూజే సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య మాట్లాడుతూ టిడబ్ల్యూ జే ఎఫ్ అనుబంధ సంఘంగా కొనసాగుతున్న హెచ్ యు జే చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నెల రోజులపాటు సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పోరాడే సంఘం హెచ్ యూజే – టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ నగరంలోని జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పనిచేసే సంఘం హెచ్ యు జే మాత్రమేనని ఉద్ఘాటించారు. అర్హులైన జర్నలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, అన్ని ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్ట్ బీమా పథకం ప్రవేశ పెట్టాలని సూచించారు. జర్నలిస్ట్ లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్ట్ లపై దాడులు అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. మహిళా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. హెచ్ యూజే అధ్యక్షుడు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యలపై హెచ్ యూజే నిరంతరం పోరాడుతున్నదని చెప్పారు. పోరాటాల్లో జర్నలిస్టులు భాగస్వామ్యం కావాలని కోరారు. వచ్చేనెల 25 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. హైదరాబాద్ లో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్ట్ లు సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె నిరంజన్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు వి కిష్టయ్య, సంయుక్త కార్యదర్శులు ఎం జీవన్ రెడ్డి, కె నర్సింహా, అచ్చిన ప్రశాంత్, కార్యవర్గ పి విజయ, ఎండీ నిస్సార్, కె వెంకట స్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ పార్వతుల కళ్యాణం



**పెదపూడి, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హితకారిణి సమజం మాజీ డైరెక్టర్ వుంద్రు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సింగినీడి నాగ తిరుపతిరావు మాట్లాడుతూ మంగళవారం శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కాకర్ల పూడి రాయపరాజు, దంపతులచే కళ్యాణ మహోత్సవం జరిగిందన్నారు. కరకుదురు గ్రామంలో ఉన్న దేవాలయం సాక్షాత్తు కాశీలో ఎలాగైతే విశ్వేశ్వర స్వామి వెలసి ఉన్నాడో అదేవిధంగా మా గ్రామంలో ఉన్నారని, ఈ విధంగా గుడి ఉండడం ఎదురుగా తూర్పు వైపున కాశీలో గంగానది ప్రవహిస్తుందో అదేవిధంగా మా గ్రామంలో గుడి ఎదురుగా తూర్పు వైపున గోదావరి నది ప్రవహిస్తుందని, ఈ విధంగా చెప్పాలంటే చిన్న కాశీగా మా గ్రామాన్ని చెప్పుకోవచ్చు అన్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం శివరాత్రి కళ్యాణం వైభవంగా జరిగిందన్నారు. శివరాత్రి పురస్కరించుకుని ఈ ఆలయంలో భారీ ఎత్తున అన్న సమారాధన చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాలను జరిపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను భక్తులను కాశీ విశ్వేశ్వర స్వామి ఎల్లవేళలా గ్రామ ప్రజలను కాచి కాపాడాలని హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ వుంద్రు సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వుంద్రు చంద్రకళ సత్యనారాయణ, సింగినీడి దత్తుడు , సాన శ్రీను, సాన రాంబాబు, కర్నిడి వీరబాబు, పాఠం శెట్టి త్రిమూర్తులు,అడపా పెద్ద, పాఠం శెట్టి మల్లేశ్వరరావు, యెంద్రు వీర్రాజు చౌదరి, పాఠం శెట్టి రామన్న, అడబాల బుజ్జి,పేకేటి వెంకటేశ్వరరావు, అడపా మల్లేశ్వరరావు, అడపా గోవిందు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట మీడియా పాసులపై గందరగోళం

**ఇతర ప్రాంతాల వారికి ఇచ్చారని స్థానికుల ఆందోళన**

**మీడియా పాసుల జారీలో పలు అనుమానాలు**



**కీసర, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** కీసరగుట్ట జాతర సందర్భంగా మీడియాకు పాసులు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైన జిల్లా యంత్రాంగం అని పలు మీడియా సంస్థలు ఆరోపించాయి. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం జరిగే కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను ప్రపంచవ్యాప్తంగా అందరికీ వార్తలు సేకరించే మీడియా మిత్రులకు బంగపాటు కలిగిందని స్థానిక రిపోర్టర్లు అన్నారు. కీసరగుట్ట జాతరకు స్థానికంగా పనిచేస్తున్న రిపోర్టర్లకు కాకుండా ఇతర ప్రాంతాలకు ప్రాతినిధ్య వాయించే రిపోర్టర్లకు పాసులు ఇచ్చారని స్థానిక రిపోర్టర్లు తెలిపారు. నిత్యం వార్తలు సేకరించే టీవీ ఛానళ్లకు, పత్రిక విలేకరులకు డ్యూటీ పాసులు ఇవ్వడంలో స్థానికంగా ఉన్నటువంటి డిపిఆర్ఓ, ఆర్డీవో లు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మీడియా మిత్రులకు కాకుండా ఇతర వ్యక్తులకు పాసులు అమ్ముకున్నారేమో అన్న అనుమానం వ్యక్తం అవుతుందని, పలు సంస్థల పత్రిక విలేకరులు, ఛానల్ విలేకరులు అన్నారు. కలంనిగా పత్రిక విలేఖరి డిపిఆర్ఓ కి ఫోన్ చేసి పాసుల గురించి వివరణ అడగగా పాసులు ఇంకా అందుబాటులో లేవని అర్జీపెట్టామని మా వద్ద లేవని సమాధానం ఇచ్చారు. స్థానిక ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డిని పాసుల గురించి అడగగా మేము కీసరగుట్టలో ఉన్నామని సాయంత్రం 5 గంటలలోపు రావాలని ఆఫీసుకు కోరగా ఆఫీసులో అధికారి ఉన్నారా అని ఫోన్ చేయగా ఫోను లేపక పోవడానికి గల కారణాలేంటో, కీసర గుట్ట జాతర ఏర్పాట్ల విషయంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, అధికారుల నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందని అన్నారు.

## మార్చ్ రెండున వనపర్తికి రానున్న రేవంత్

**రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేద్దాం**

**కాంగ్రెస్ నాయకులు రంగాపురం బి.రాంచంద్రారెడ్డి**



**పెబ్బేరు, ఫిబ్రవరి25 (నిఘా న్యూస్):** వచ్చే నెల 2న వనపర్తి కి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నట్లు పెబ్బేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగాపురం బి.రాంచంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని రూ.500 కోట్లతో లోన్ మేళా,జాబ్ మేళాస్కిల్ డెవలప్ మెంట్ మేళాలకు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.రాంచంద్రారెడ్డి కోరారు.

# పంట పొలాలను పరిశీలించిన డిసీ చైర్మన్ సాన



**పెదపూడి ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న పంట పొలాలను పరిశీలించిన పెద్దాడ డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు,ఈ సందర్భంగా సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీటి సంఘాలన్నీ ఏర్పడి రైతులకు ఏ విధమైన కష్టం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి నీరు అందించాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దీనిలో భాగంగా అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నీటి సంఘం అధ్యక్షులు, డిసి మెంబర్లు, నీటి పారుదల శాఖ అధికారులు అందరూ కూడా కష్టపడి పతి ఎకరానికి నీరు అందించాలని రైతులు అందరూ కూడా సుఖ సంతోషాలతో రబీ పంట బాగా పండాలని, రైతులు అందరూ సమయనం పాటించి అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఎకరానికి కూడా నీరు అందించాలన్నదే మా ఉద్దేశం అని, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మమ్మల్ని నియమించడం జరిగిందని, దానిలో భాగంగా పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో కొద్దిగా నీటి ఎద్దడి ఉందని తెలిసి పరిశీలించడం జరిగిందని, రైతులకు నీటి ఎద్దడి లేకుండా చూడడం జరుగుతుందని పెద్దాడ బీసీ చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు అన్నారు.అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో చివర భూములకు నీరు అందడం లేదని ఫిర్యాదు రావడం జరిగిందన్నారు. దాని నిమిత్తం పరిశీలించడానికి రావడం జరిగిందని, ప్రజెంట్ నాన్ టర్న్ నడుస్తుందని రేపటి నుంచి టర్న్ లో రెండు రోజులు పాటు ఫుల్లుగా వాటర్ ఇస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ఎకరం ఎండిపోకుండా నీరు అందించే బాధ్యత మాది అని అన్నారు. గ్రామంలో ఇవి చాలా చివర భూములని కాబట్టి పెదపూడి మండలం కైకవోలు గ్రామ రైతులు అందరూ కూడా సహకరించి కింద ఉన్న భూములకు నీరు వచ్చేటట్లు సహకరిస్తే చివర ఉన్న భూములు కి కూడా నీరు అందుతుందని రాయుడు నాగేశ్వరరావు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిసిచైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, ఇరిగేషన్ అసిస్టెంట్ సునీల్, సాన సతీష్, పాఠం శెట్టి రామన్న, పాఠం శెట్టి లక్ష్మన్న,నందిగం కృష్ణమూర్తి, ఎరుబండి రాజు, తోటకూర బూరయ్య, పెమ్మనబోయిన వెంకన్న, తోటకూర రాము, రైతులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా కు స్థానిక సంస్థల ఎల్ బి నూతన అదనపు కలెక్టర్ గా సంచిత్ గంగ్వార్ వనపర్తి జిల్లా నుండి బదిలీపై రావడం జరిగింది. అతను మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతంను ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ నూతన అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

– నారాయణపేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):

## జాగృతి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జూకంటి




**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్)ః:** తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ స్పోర్ట్స్ మీట్ 2025 పేరుతో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జూకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం టాస్ వేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో వారికి ఉన్న ఆసక్తిని చూపించుకునే అవకాశం దక్కుతుందని ఆయన తెలియజేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం పాల్గొని విద్యార్థులను ప్రేరేపించేలా వారికి ప్రగతి సూత్రాలను వివరించారని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ద్వారా క్రీడారంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి వారిని మరింత ఉన్నత స్థానానికి తీసుకొని వెళ్లేలా కృషి చేయడానికి ఎంతో దోహద పడుతుందని ఆయన అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కూకట్ పల్లి టీమ్ నుండి వర్షిత్, రాధా శ్రీ, సందీప్, సుకుమార్, అహ్మద్, అరవింద్, అఖిల్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రను పోషించారు.

## విద్యతోపాటు సాంస్కృతిక ప్రతిభ ముఖ్యమే

**ప్రిన్సిపల్ సరస్వతి**



**తాండూరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** విద్యార్థులు విద్యతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభా చాటాలని ప్రిన్సిపల్ సరస్వతి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రం సమీపంలోని యాలాల మండలం కోకట్ గ్రామ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా పాఠశాల కళాశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. బాలికలు వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్య ప్రదర్శనను ప్రదర్శించారని తెలిపారు. బాలికలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు అవసరమని సంస్కృతిక కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఇలాంటి కళలతో విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుందని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో అద్భుతంగా రాణిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వినయ్ కుమారి ఉపాధ్యాయ బృందం, బాలికలు పాల్గొన్నారు.

## శివరాత్రి జాగరణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు జరగబోయే శివరాత్రి జాగర ఉత్సవ కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, తమిదల నవీన్, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలి

**ఇంక్విలాబ్ సేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎం.హుస్సేన్**




**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను పూర్తిగా అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఇంక్విలాబ్ సేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో మండి పడ్డారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత, మహిళలు, రైతులు, విద్యార్థులు, అణగారిన వర్గాలకు ఉద్దేశించిన ప్రధాన హామీలు వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అధికారంలో ఉండి ఏడాదికి పైగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పరిమిత వ్యవసాయ రుణాల మాఫీ వంటి కొన్ని పథకాలను పాక్షికంగా మాత్రమే అమలు చేసిందన్నారు. అయితే మహిళలకు నెలవారీ సాయం రూ.2,500, రైతులకు ఎకరాకు రూ.15 వేలు వెంటనే అందజేయాలన్నారు.

# గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం డ్రామా..?

**పెబ్బేరు గోదామును తగలబెట్టిన దోషులను గుర్తించండి**

**తెలంగాణ డీజీపికి రాచాల ఫిర్యాదు**



పెబ్బేరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్): ప్రమాదం జరిగి 11 నెలలు కావస్తున్నా నేరస్తులను గుర్తించకుండా పోలీసులు పబ్బం గడుపుతున్నారని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ వేగవంతం చేసి దోషులను గుర్తించాలని తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ కి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపి కార్యాలయంలో ఆయనను కలిసి అగ్నిప్రమాద ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు ధ్వంసమైన ఘటనపై పెబ్బేరు పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోవడం లేదని అన్నారు. ఈ సంఘటన మౌలిక సదుపాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని, మూడు గోదాములు సైతం నిరుపయోగంగా మారాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, విచారణ ముగింపునకు రాకపోవడం, నెలల తరబడి ఛార్జ్‌షీటు దాఖలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యమైన ఆర్థిక, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, బాధ్యులపై ఛార్జ్ షీట్ మరియు అవసరమైన చట్టపరమైన చర్యలను త్వరగా దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్ని ప్రమాదానికి ముందు గోనె సంచులలో గణనీయమైన భాగాన్ని దుర్వినియోగం చేసి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయని, మరియు రికార్డులను ధ్వంసం చేయడానికి, బీమాను మోసపూరితంగా క్లెయిమ్ చేయడానికి అగ్నిప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని, ఇది ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్లుగా పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అందుబాటులో సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, దర్యాప్తు ఎటువంటి నిర్దిష్ట అరెస్టులకు దారితీయలేదని, చర్యలో సాధ్యమయ్యే జాప్యం గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయన్నారు. న్యాయాన్ని నిర్ధారించడానికి మరియు సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఛార్జిషీటును తక్షణమే దాఖలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లా సరఫరా అధికారి సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు సెలవుపై వెళ్లారని, పౌరసరఫరాల సంస్థ వనపర్తి ఇంచార్జి జిల్లా మేనేజర్ కూడా ఆ అధికారేనని, ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేయవలసిందిగా డీజీపీని కోరినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి ముందు తరువాత ఆర్థిక జరిగిన లావాదేవీలు, బీమా క్లెయిమ్‌లు, స్టాక్ మూవ్‌మెంట్ రికార్డులతో సహా అన్ని అంశాలపై సమగ్రమైన నిష్పక్షపాత దర్యాప్తును జరిపి, గన్నీ బ్యాగ్‌ల దుర్వినియోగం మరియు అగ్నిప్రమాదానికి ముందు వాటిని విక్రయించారా అనే దానిపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. మా ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, న్యాయపరంగా పటిష్టమైన విచారణ జరిపి జాప్యం లేకుండా చార్జిషీట్ దాఖలు చేసి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజాగౌని వెంకటన్న గౌడ్, డాక్టర్ అశోక్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, నాయకులు దేవర శివ, చంద్రయ్య, గౌతమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిఐ మాజీ గవర్నర్‌కు కలెక్టర్ ఆత్మీయ స్వాగతం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్)** భారత రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావుకి విశాఖ కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ మంగళవారం ఆత్మీయ స్వాగతం పలికారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్ లోని డాక్టర్ వైవిఎస్.మూర్తి ఆడిటోరియంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం నగరానికి వచ్చిన ఆయనను మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఆహ్వానించారు.

## త్వరలో పటాన్చెరులో ఫ్రీ చికెన్ మేళా

**పౌల్ట్రీ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి**



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ప్రజలలో చికెన్ తినడంపై అపోహలు భయాలు తొలగించేందుకు పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను ఆదుకునేందుకు అతి త్వరలో పటాన్చెరు నియోజకవర్గంలో చికెన్ మేళా ఏర్పాటు చేసి ఉచితంగా చికెన్ వంటకాలు, గుడ్లు పంపిణీ చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చికెన్ వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. బర్డ్ ఫ్లూ సమస్య మూలంగా నెల రోజులుగా కొనుగోళ్ళు లేక తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి రోజు నష్టాలను ఎదుర్కొంటూ జీతాలు చెల్లించలేక నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పటాన్చెరు నియోజకవర్గంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని, ప్రజలు ఇటువంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. కేసులు నమోదు కాని ప్రాంతంలో నిర్భయంగా చికెన్ ఉత్పత్తులు తినవచ్చని అన్నారు. ఈనెల 27వ తేదిన పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి, నియోజకవర్గం వ్యాప్తంగా చికెన్ ఉత్పత్తులతో చికెన్ మేళా ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## జాతీయ రహదారిపై పల్టీ కొట్టిన వాహనం



**నిజాంపేట్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా మంగళవారం నాడు ఎన్‌హెచ్ (161)జాతీయ రహదారిపై స్థానిక ముదిరాజ్ చెరువు వద్ద మధ్యాహ్నం సమయంలో విహారయాత్రకు వెళ్లి వస్తున్న టెంపో వాహనం బోల్తా కొట్టింది స్థానికులు వెంటనే జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన అక్కడ చేరుకున్న సిబ్బంది స్థానిక ఆసుపత్రికి తరలించారు. అందరు క్షేమంగా ఉన్నారని ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని వైద్యులు సూచించడం జరిగింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రెస్ క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**అశ్వారావుపేట ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** అశ్వరావుపేటలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లేపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధార యుగంధర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి, టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి శ్రీను, సాయి, తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మద్దూర్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్)** మండల పరిధిలోని పల్లెగడ్డకు చెందిన విట్టవోని రమేష్ ట్రాక్టర్ లో దోరెపల్లి వాగు నుండి మంగళవారం తెల్లవారుజామున అక్రమ ఇసుకను తరలిస్తుండగా పోలీసులు వెళ్లి పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ ఇసుక తరలిస్తున్న రమేష్ పై కేసు నమోదు చేశామని, ఎస్సై తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అట్టి వారిపై కేసు నమోదు చేస్తామని ఎస్సై విజయ్ కుమార్ హెచ్చరించారు.

## హామీల అమలు కోసం వికలాంగుల ఉద్యమం

**భువనగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి**



**మోత్కూరు, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ఎన్.పి.ఆర్.డి 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాలి, దయ, కరుణ మాకొద్దు, మా హక్కులు మాకు కావాలి అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేయడానికి ఫిబ్రవరి 2010సం.లో ఎల్.పి.ఆర్.డి కలకత్తా పట్టణంలో ఏర్పడిందని, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందని అన్నారు. పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేసిందని అన్నారు. 2016 ఆర్ పి డి చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డ్స్, రైల్వేలో సౌకర్యాలు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చడం, నేషనల్ ఇనిస్టిట్యూట్ విలీనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయాలు సాధించిందని అన్నారు. మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశిల పోరాటాలు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు. పెన్షన్ పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని బడ్జెట్ ను సవరించి ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పరిశ్రమల లో వికలాంగులకు 5 శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి మోత్కూరు మండల గౌరవ అధ్యక్షులు గుండు శ్రీను, మోత్కూరు మండల అధ్యక్షులు ఎర్రబెల్లి నాగేశ్వర్, ఉపాధ్యక్షులు చేతరాసి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపికి ఎమ్మెల్సీ ఓట్లు అడిగే హక్కు లేదు

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి బండి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నర్సింహులు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, ఏఎంసి డైరెక్టర్లు కాంపల్లి రాజేశం, గంగారెడ్డి, యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, మాజీ ఎంపిటిసి అజయ్ పాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదుల్ల అంజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వరి పంటలను పరిశీలించిన కృష్ణయ్య



**బెల్లంకొండ, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మండలంలోని వెంకటాయపాలెం, మాచయపాలెం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రబీలో వేసిన పోగకు, వరి పంటను వ్యవసాయ అధికారి డి.క్రిష్ణయ్య పరిశీలించారు. వరి పంట లో ఆకుచుట్టు పురుగు నివారణకు గాను క్లోరోపైరిఫాస్ 500 లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. పోగాకులో మచ్చ తెగులు నివారణకు -78 ఎకరాకు 500 గ్రాములు చొప్పున పిచికారి చేయాలి అని తెలిపారు. కంది కనీస మద్దతు ధరకు అమ్ముకొదలసిన రైతు సోదరులు గ్రామరైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని, తేమ 12 శాతం వరకు అనుమతించ బడును కావున తేమ శాతం రైతు సేవా కేంద్రాల్లో పరీక్ష చేయించుకోవాలని తెలపడం అయినది. రబీ పంట నమోదు గడువు తేది మార్చి 3 వ తేది వరకు పొడిగించినందున రబీ పంటలు వేసిని ప్రతి రైతు, ప్రతి పైరు విధిగా నమోదు చేయాలని ప్రతి రైతు (ఈకెవైసి) పూర్తికావాలని సూచించారు. తదుపరి పాపాయపాలెం గ్రామం లో జరిగిన రైతు విశిష్ట సంఖ్య కోసం నమోదుపై అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ భూమికలిగిన ప్రతి రైతు వారి విశిష్ట సంఖ్య కొరకు పట్టాదారు పాసుబుక్ / 1బి, ఆధార్, ఆధార్ కు అనుసంధానం అయిన మొబైల్ నంబర్, మొబైల్ తో గ్రామం లోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుళ ప్రయోజన విస్తరణ అధికారి రహంతుల్లా, గ్రామ ఉద్యాన సహాయకులు ఎం.వంశీ, వి. ప్రత్యుష గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి లక్ష సాయం అందించిన కలెక్టర్

**అప్పుల బాధతో బలవన్మరణానికి గురైన రైతు**



**సిరిసిల్ల, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రైతు కుటుంబానికి తక్షణ సహాయం కింద లక్ష రూపాయలను అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పుల బాధతో ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని దేవయ్య అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని , అతని కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు అందిస్తున్నామని, మంగళవారం అధికారుల చేతుల మీదుగా చనిపోయిన రైతు సతీమణి పద్మకు లక్ష రూపాయలు చెక్కు పంపిణీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షపై ప్రచారం

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ తూర్పింటి నరేశ్ కుమార్**



**పెబ్బేరు, ఫిబ్రవరి25 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేయబడ్డ మోడల్ స్కూల్ లోని వసతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేరు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పెబ్బేరు మండలంలో ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ విశాలమయిన ప్రాంగణంలో ఏర్పాటు చేయబడ్డ మోడల్ స్కూల్ లోని వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. కంచిరావుపల్లి, శేరుపల్లి, కిష్టారెడ్డి పేట, చెలిమిల్ల, నాటవెళ్లి, నాటవెళ్లి తాండ, మిరాశిపల్లె, విలియం కొండ, ముమ్మాళపల్లి, బునాదిపురం, రంగాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో అధ్యాపకులు హాఫీజ్, రవికుమార్, హేమలత, కమలాకర్ లు పాల్గొన్నారు.

## సిపిఎంలో చేరికలు




**వలిగొండ, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అధ్వర్యంలో గోపరాజు పల్లి మాజీ ఉప్ప సర్పంచ్ సంగపాక భిక్షపతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**రంజాన్ సందర్భంగా ప్రార్థన స్థలాలల్లో పారిశుధ్యం చేపట్టాలి : సబితా రెడ్డి**



**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** ముస్లింలకు ఇచ్చిన హామీలు రేవంత్ సర్కార్ నెరవేర్చాలని ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ మాసం సమీపిస్తున్న సందర్భంగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జల్పల్లి మున్సిపాలిటీలో 198ప్రార్థన మందిరాలు ఉన్నవి అన్నారు. ఆయా ప్రార్థన మందిరాల సమీపంలో పారిశుద్ధ పనులు నిర్వహించాలన్నారు. అన్ని ప్రాంతాల్లో కూడా మంచినీటి సరఫరా సానిటేషన్, డ్రైనేజ్ వ్యవస్థను, విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారుల్ని ఆదేశించారు. జల్పల్లి మున్సిపాలిటీలో ఏడు ఈద్గా మసీదులు ఏర్పాటు చేయడం జరిగిందని అవి ఎప్పటికప్పుడు పరిశీలించి పండగ వస్తేనే పట్టించుకోవడం లాంటిది కాకుండా పక్క ప్రణాళిక ద్వారా ఎప్పుడైనా సరే అవి వారికి అనుకూలంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు.

ఎన్నికల కంటే ముందు ఇప్పుడున్న ప్రభుత్వం ముస్లిం ప్రార్థన మందిరాలకు ఉచిత విద్యుత్ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి కూడా 14 నెలలు గడిచిన వారికి అందజేయలేదని తక్షణమే వారికి ఉచిత విద్యుత్ అందించాలని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మజీద్ లలో పనిచేసే ఇమామ్ మోసంలకు నెలసరి వేతనం అందజేసేవారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం వారి వేతనాన్ని ఆపివేయడం జరిగిందని తక్షణమే వారందరికి వేతనాన్ని అందించాలని సబితా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రావు, మాజీ చైర్మన్ అబ్దుల్లా సాధి, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్, మాజీ కో ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు షేక్ అప్జల్, శంషుద్దీన్, నాయకులు యంజాల జనార్ధన్, సయ్యద్ ఫిరోజ్, ఎంజాల అర్జున్, అలీ మన్సూరి, సయ్యద్ ఇద్రీస్, ఆరిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన ఆటో విద్యార్థులకు గాయాలు



**నారాయణపేట, ఫిబ్రవరి25 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా దామర్ గిద్ద మండల కేంద్రంలోని స్థానిక దామరగిద్ద పెట్రోల్ బంక్ సమీపంలో విద్యార్థులతో వెళుతున్న ఆటో అదుపుతప్పి లారీని గుద్దుకోవడంతో ప్రమాదానికి గురువైన పాఠశాల విద్యార్థులు.



సంగారెడ్డిలో ఎంమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను యదేచ్చగా ఉల్లంఘిస్తున్న వైన్ షాప్ యజమానులు. జిల్లా కేంద్రంలో ఈ పరిస్థితి ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఏ విదంగా ఉందో ఇట్లే అర్థం చేసుకోవచ్చు. లంచాల మత్తులో ఊగుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ తెస్తున్న సబంధిత అధికారులు.
– ఉప్పల్ ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):

## ఎన్నికల నేపథ్యంలో ఊపందుకున్న బెల్ట్ షాపులు

**కోడ్ నేపథ్యంలో పట్టణాలలోని ప్రధాన మద్యం దుకాణాలు బందు**



**తూప్రాన్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ ఉండడంతో పట్టణాలలోని మద్యం దుకాణాలు మంగళవారం మూతపడ్డాయి. దీంతో మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని ఇస్లాంపూర్, గుండ్రెడ్డిపల్లి, కిష్టాపూర్, యావపూర్, కోనాయిపల్లి, ఘనపూర్ నర్సంపల్లి మనోహరాబాద్ మండలం లోని కొండాపూర్, లింగారెడ్డి పెట్, పాలట రంగాయపల్లి, వివిధ గ్రామాల్లోని వీధులలో ఉన్న చిన్న కిరాణా షాపులతో పాటు ఫాస్ట్ ఫుడ్ పేరిట బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకొని జోరుగా మద్యం విక్రయాలు చేస్తూ వేలల్లో డబ్బులు దండుకుంటున్నారు. పట్టణంలోని ప్రధాన మద్యం దుకాణంలో హెూల్సేల్ ధరలకు క్వాటర్లు, బీర్లను సేకరించి గ్రామాల్లోని బెల్టు షాపుల్లో ఒక క్వార్టర్ పైన యాబది వంద అత్యధిక ధరలకు అమ్మకాలు జరుపుతున్న అక్రమ బెల్ట్ షాప్ దారులు. ఎక్సైజ్ శాఖ అధికారులకు కొంతమేర సొమ్ము చేసుకునే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. ఇలాంటి అక్రమ బెల్ట్ షాపులను అరికట్టాలని గ్రామాల్లోని మహిళలు కోరుతూ ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించా లాన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్న దానం



**శామీర్‌పేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సన్నిధానంలో ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరపున గౌడ సంఘం ఆధ్వర్యంలో, అలాగే శామీర్ పేట గ్రామానికి చెందిన దొంతరబోయిన హన్వికశ్రీ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు దొంతరబోయిన కార్తీక్, వర్షిత దంపతులు, అలాగే కూకట్ పల్లి కి చెందిన బి.వీరేష్, బి,విజయ మహేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యులు సాయి తేజస్విని, సాయి చరణ్ లు అన్నదానానికి నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి వారి రథోత్సవం



**రామంతపూర్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** ఓల్డ్ రామంతాపూర్ శివాలయంలో శివరాత్రి సందర్భంగా మంగళవారం రాత్రి రథోత్సవ వేడుక సాయంత్రం అంగ రంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది.మేడిపల్లి ప్రశాంత్ రెడ్డి ,మేడిపల్లి విశాల్ రెడ్డి ల అద్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ శివాలయం ఛైర్మెన్ నామ్ రాజీ రెడ్డి ,ధర్మకర్తలు సతీష్ గౌడ్ ,ముత్యాల జంగయ్య,మొగిలి లింగం ,మింగ శోభ ,బొడ్డు బాలయ్య ,రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,లింగంపల్లి రామకృష్ణ ,తావీడబోయిన గిరిబాబు ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,గరిక సుధాకర్ ,ఉపేందర్ రెడ్డి ,సుందీప్ ,రుద్రాల నర్సింహా ,షాగా శ్రీధర్ ,అరుణ్ సాయి ,మెంగా రవి ,జంగయ్య ,బులెట్ అశోక్ ,భాస్కర్ సచిన్ నాగ మల్లయ్య ,చింటూ ,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిబద్ధత గల కమ్యూనిస్టును కోల్పోయాం

**పోటు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి**



**ఖమ్మం, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతితో నిబద్దత,అంకితభావం కలిగిన కమ్యూనిస్టును కోల్పోయామని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తెలిపారు. విద్యార్థి దశ నుంచి అంచలంచెలుగా కమ్యూనిస్టు పార్టీలో ఎదగడంతో పాటు ఎదిగిన కొద్ది ఒదుగుతూ అంకితభావంతో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు, ప్రజా ఉద్యమ నిర్మాణాలకు కృషి చేశారని ఆయన తెలిపారు.మంగళవారం నారాయణ పోటు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రసాద్ సతీమణి నిర్మల,కుమారుడు సాత్విక్ ను కుటుంబ వ్యవహారాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ,ప్రసాద్ కుటుంబంతో అనేక దశాబ్దాలుగా అనుబంధం ఉందని అమెరికాలో ఉన్న నాకు పోటు ప్రసాద్ మరణించారన్న విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు.పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని నారాయణ కోరారు.పోటు ప్రసాద్ కుటుంబానికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటు ప్రసాద్ సతీమణి నిర్మల, కుమారుడు సాత్విక్, సోదరి పోటు కళావతి, సోదరుడు పోటు పూర్ణచందర్ రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేంద్రరెడ్డి, యర్రాబాబు,ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు,తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్,ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ,దూసరి శ్రీరాములు, కూచిపూడి రవి,మడుపల్లి లక్ష్మణ్, ఇటికాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# మిగిలిన కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొనాలి

**తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ బాలలక్ష్మి**



**నాగారం, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ బాలలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని నాగారం మున్సిపాలిటీలో ఎన్యూమరేటర్స్ తో నిర్వహించిన సమావేశంలో బిసి కమిషన్ మెంబర్ బాల లక్ష్మి కోరారు. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలి పోయినందున బిసి కమిషన్ తరపున వారికి అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు పాల్గొని సర్వే పూర్తి చేయుటకు పర్యటిస్తున్నట్లు తెలియజెశారు. అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధి లోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలు వివరించి వారి నుండి సర్వే వివరాలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్,మేడ్చల్ డి బి సి డబ్ల్యూ ఓ, మాజీ వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నామ్రాజు సురేష్ ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు.

# ఎవరైనా వేధిస్తే వెంటనే కాల్ చేయండి

**పుంగునూరు సీఐ శ్రీనివాసులు**



**పలమనేరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** పుంగునూరు పట్టణంలోని బాలికల హై స్కూల్ నందు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎవరైనా ఈవ్ టీజింగ్ కు పాల్పడితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని పుంగునూరు సర్కుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మాయిల రక్షణ పట్ల ఎంతో కఠినంగా వ్యవహరిస్తుందని ఎంత చిన్న సమస్య అయినా వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఎవరు కూడా భయపడకుండా నిర్భయంగా ముందుగా తల్లిదండ్రులకు తర్వాత పాఠశాలలోని టీచర్లకు ఎదుర్కొంటున్న సమస్యలు తెలపాలని సూచించారు. ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ ఛైర్మన్ మాదేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయిలో ఉండి తమ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని సూచించారు. చదువుకోవాల్సిన వయసులో పనులు చేయకుండా, బాల్యవివాహాలు చేసుకోకుండా ప్రతి ఒక్కరు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ మధుమోహన్రావు, నేషనల్ జాయింట్ సెక్రెటరీ ఉదయ్ కుమార్, నేషనల్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, డిస్టిక్ ఉమెన్ వింగ్ సెక్రటరీ సల్మా, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు అన్సర్ భాష, పుంగనూరు మీడియా ఆఫీసర్ జబీబుల్లా, పలమనేర్ మీడియా ఆఫీసర్ అనిల్ కుమార్ బాలికల ఉన్నత పాఠశాల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నటికైనా న్యాయమే గెలుస్తుంది

**సింగిల్ విండో ఛైర్మన్ ఎన్నిక సక్రమమే**



**మోత్కూరు, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** మోత్కూర్ నాగార్జున రైతు సేవా సహకార సంఘం.లి నకు సంబందించి మాజీ ఛైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంను సవాల్ చేస్తు కోపరేటివ్ ట్రిబ్యునల్‌లో అప్పీల్ చేశారని సింగిల్ విండో ఛైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ అప్పీల్ తనపై అవిశ్వాస తీర్మానం పెట్టి తనను పదవి నుంచి తొలగించిన విషయం అక్రమమని ట్రిబ్యునల్ కేసు. నం సి టి ఏ 18/ 20,24 ద్వారా అప్పీల్ చేశారని,అనంతరం ఈ విషయంలో కో ఆపరేటివ్ బుట్రిబ్యూనల్ న్యాయమూర్తి ఇరు పక్షాల వాదానలు విని కంచర్ల అశోక్ రెడ్డి వేసిన కేసును కొట్టివేస్తూ డిసిఓ నిర్వహించిన ఎన్నికలో పేలపూడి వెంకటేశ్వర్లు ఛైర్మన్ గా ఎన్నిక సక్రమేనని న్యాయమూర్తి సోమవారం తీర్పు నిచ్చారున్నారు.ఈ తీర్పుతో కంచర్ల అశోక్ రెడ్డి తన తప్పులను కప్పి పుచ్చు కోనుటకు కోర్టును ఆశ్రయించినప్పటికి కోర్టులో కూడ అతనికి తగిన గుణపాఠం జరిగిందని ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని అన్నారు.

# నాగారంలో స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహన సదస్సు

**వ్యర్థ పదార్థాలపై రీసైకిలింగ్, రియూస్ గురించి ప్రజా సంఘాలకు వివరణ**




**నాగారం, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషన్ అధ్వర్యంలో నాగారం లోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్‌లో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్వామి అయ్యి చెత్త, ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దుటకు స్థానిక ప్రజలందరు కృషి చెయ్యాలని తెలిపారు. ప్రజలు ప్రతినిత్యం వాడే వస్తువులలో చాలావరకు రీసైకిలింగ్, రీయూస్ చేసే పదార్థాలు ఎక్కువగా ఉంటాయని వాటిపై అవగాహన తెచ్చుకొని భావితరాలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో కమిషనర్ ఎస్ . భాస్కర్ రెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధర్శనం రఘు,డిఆర్‌సిసి కన్సల్టెంట్ కార్తీక్, మహిళా స్వశక్తి సంఘాలూ, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బేటి బచావో, బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు




**వలిగొండ, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అద్వర్యములో రామన్నపేట ప్రాజెక్ట్, వర్కట్‌పల్లి సెక్టార్, టేకుల సోమారం అంగన్‌వాడీ కేంద్రం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు "బేటీ బచావో బేటీ పఢావో" దశాబ్ది ఉత్సవాలలో బాగంగా జిల్లా మహిళ సాధికారత బృందం మహిళలు కు అవగాహన కల్పిస్తు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహేస్తు లింగ వివక్షత లేకుండ చూడాలని, అత్యవసరమైన సమయంలో ఉపయోగ పడే టోల్ ఫ్రీ నంబర్ 181 మహిళల కు,1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ ఏ విధంగా సర్వీస్ చేస్తుందో.అదే విధంగా జన్మించిన చిన్నారి పేరుపైన మొక్కను నటించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్టు భార్గవి, నికిత, అంగన్‌వాడీ టీచర్, మహిళలు పాల్గొన్నారు.

## మహిళల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**2కె వాక్ ను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టరు**



శామీర్‌పేట, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్): 2025 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంలో భాగంగా ప్రజలలో, ముఖ్యంగా మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచెందుకు ఆర్బిఐ సూచనల మేరకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ 2కె వాక్ ను నిర్వహించారు. 2కె వాక్ ను జిల్లా అదనపు కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి థీమ్ మహిళా శ్రేయస్సు అని ఆర్థిక ప్రణాళిక, సూక్ష్మ పొదుపులు నష్ట తగ్గింపుపై దృష్టి సారించాలనేది ముఖ్యఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా సంక్షేమాధికారి, బిసి వెల్ఫేర్అధికారి, ఎస్సీ వెల్ఫేర్అధికారి, డిఆర్డిఓ, ఎల్డిఎం, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు బెల్లంకొండలో మహా అన్నదానం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ పూర్ణ లింగ అగస్య వేదిక వద్ద దక్షిణామూర్తి ఫౌండేషన్ నాగిరెడ్డి పాలెం వారి సౌజన్యంతో భక్తజన వాహినికి నేడు అనగా బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది.కావున యావన్మంది భక్తులు ఈ మహా రుద్రుని దర్శనం పొంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది.

## 12క్వింటాల పిడిఎఫ్ బియ్యం పట్టివేత




**మద్దూర్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** నిరుపేదలకు అందవలసిన పిడిఎస్ బియ్యాన్ని కొందరు దళారులు పక్కదారి పట్టిస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధిలోని కజిపూర్ గ్రామంలో పోలీసులు దాడులు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన కానగడ్డ జములప్ప తండ్రి చంద్రప్ప తన ఇంటిలో అక్రమంగా పిడిఎస్ రైస్ ను నిలువ ఉంచారన్న సమాచారం మేరకు పోలీసులు రైడ్ చేయగా సుమారు 12 క్వింటాళ్ల వరకు పిడిఎఫ్ బియ్యం పట్టుకున్నారు. నిరుపేదలకు అందవలసిన పిడిఎఫ్ బియ్యాన్ని మండల పరిధిలో దళారులు ఎంతటి వారైనా సరే పిడిఎస్ బియ్యం, విక్రయించిన, కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అట్టి వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు..




## అబద్ధాలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా రెడ్డి

**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో కాలం వెల్లబుచ్చుతుందని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అర్హులైన 63మంది లబ్ధిదారులకు చెక్కులను మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అబద్ధాలతో కాలం వెల్లబుచ్చుతుందని 14నెలలు గడిచిన గాని ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని ఏ హామీ కూడా నెరవేర్చలేదని అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ప్రజలను మోసం చేస్తున్నారని సబితా రెడ్డి తెలిపారు. ఇకనైనా మార్పు తెచ్చుకొని ఎన్నికల కంటే ముందు ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల తాసిల్దార్ ఇందిరా దేవి, కమిషనర్ వెంకట్రామ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసిలు షేక్ అఫ్జల్,పల్లపు శంకర్, నాయకులు షర్ఫుద్దీన్ హామెద్, ఖైసర్ బామ్, యంజాల జనార్ధన్, యంజాల అర్జున్,సయ్యద్ ఫిరోజ్, హుస్సేన్, ఇద్రీస్, మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## భార్య వేధింపులతో... తల్లి కొడుకు ఆత్మహత్య..?

### కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**తాండూరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలో తల్లి కుమారుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండల పరిధిలోని ఖాసీంపూర్ గ్రామానికి చెందిన ఎల్లమ్మ, కుమారుడు మొగులప్ప ఇద్దరు కలిసి ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ఇంట్లో కుటుంబ కలహాలు ఎప్పటికి జరిగేవని కొందరు గ్రామస్తులు తెలిపారు. ఇది హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కొందరు గ్రామస్తులు అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ మృతుడి భార్య రేణుక తరచూ అత్తమ్మ, భర్తతో రూపాయల విషయంలో గొడవ పెట్టుకునేదని తెలిపారు. మృతుడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహించే వాడని, అతడికి వచ్చే జీతం ఇవ్వాలని భార్య నిత్యం గొడవపడడంతో మనోవేదనకు గురై తల్లి కొడుకు ఇద్దరు కలిసి మంగళవారం ఉదయం ఉరి వేసుకున్నారని తెలిపారు. మృతదేహాలను పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. మృతుడి అక్క నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవ పంచనామా అనంతరం పూర్తి వివరాలు తెలుసుకుని వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# నేటి నుంచి... అంబర్‌పేట ఫ్లైఓవర్‌పై రాక పోకలు షురూ

### అధికారులతో కలిసి ఫ్లై ఓవర్‌ను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**అంబర్‌పేట, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** గత కొన్ని ఏళ్ల నుంచి వాహనదారులు పడుతున్న ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతూ మహా శివరాత్రి నుంచి అంబర్ పేట ఫ్లైఓవర్ ను ఓపెన్ చేసి వాహనాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు కేంద్ర మంత్రికి గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద భాగంలో మంచి రోడ్డు నిర్మాణం, గ్రీనరీ పనులు చేపడతామని చెప్పారు. మంగళవారం కేంద్ర మంత్రి అధికారులతో అంబర్‌పేట్ ఫ్లైఓవర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా గోల్నాక చర్చ్ నుంచి అంబర్ పేట్ వాణి ఫోటో స్టూడియో వరకు ఆయన ఫ్లైఓవర్ పై నడుస్తూ అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ చాదర్ ఘట్ నుంచి వరంగల్‌కు వెళ్లే జాతీయ రహదారికి గతంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రోడ్డు వైండింగ్ చేయడం జరిగిందని తెలిపారు. అంబర్ పేట చే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటంతో రోడ్డు వైండింగ్ కుదరలేదని, తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని కోరానని పేర్కొన్నారు.

ఈ మార్గంలో రద్దీని దృష్టిలో పెట్టుకొని ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాని మంత్రిని అడిగినప్పుడు ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కేంద్ర మంత్రి తెలిపారు. ఫ్లైఓవర్ కింద భాగంలో రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని తాను అధికారులను సూచించానన్నారు. అప్పుడు వాళ్లు స్పందిస్తూ ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని, ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ ను పైనుంచి పంపి,కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని తాను సూచించానన్నారు. మిగిలిపోయిన ఆరు చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటికి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీద నుంచి ట్రాఫిక్‌ను అనుమతించి, కింది భాగంలో రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని తాను అధికారులను ఆదేశించానని తెలిపారు. ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు రేపటి శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి,నేషనల్ హైవే అథారిటీ, జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, రెవిన్యూ, అధికారులు, కార్పొరేటర్ కన్నే ఉమ యాదవ్, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బిజెపి నాయకులు డాక్టర్ గౌతమ్, ఆనంద్ గౌడ్, రమేష్ యాదవ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, అజయ్, శ్యామ్ రాజ్, అచ్చిని మహేష్, యశ్వంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ

- మార్కెట్ యార్డ్ చైర్మన్ భానోత్ రాంబాబు
- కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సైదులు,ఎట్టి హరికృష్ణ



**ఇల్లందు, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్)** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ భానోత్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సైదులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని జీర్ణించుకోలేని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, ప్రజల్లో పట్టు కోల్పోతుండటంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అతని ద్వారా సీఎం అపాయింట్మెంట్ తీసుకోని కలవాలన్న ఆలోచన మాజీ ఎమ్మెల్యేకు లేక పోయిందన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన గుమ్మడి నరసయ్య నియోజకవర్గ అభివృద్ధిని 25సంవత్సరాల వెనుకకు నెట్టివేయబడడం జరిగిందని, ఆయన నియోజకవర్గానికి చేసింది శూన్యం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో అనేక ఆదివాసి మారుమూల గ్రామాలకు సిసి రోడ్లు తెప్పించి వేయించిన ఘనత ఆయనదన్నారు, ప్రజల మనిషిగా ప్రజల మధ్యనే ఉంటున్న ఎమ్మెల్యేకి 57వేల 300మెజార్టీతో ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీయేనా లేక బిఆర్ఎస్ పార్టీ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీపై బురదజల్లె ప్రయత్నం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ భానోత్ రాంబాబు కాంగ్రెస్ నాయకులు పులి సైదులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ మాజీ వైస్ ఎంపీపీ మండల రాము అరేం కిరణ్ మాజీ సర్పంచ్‌లు కల్తి పద్మ పాయం స్వాతి, దానసరి స్రవంతి,పూనెం సీతారాములు. పాయం అంజనేయులు, శంకర్ దానసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ

### మహాశివరాత్రి పోస్టర్‌ను ఆవిష్కరించిన జిఎంఆర్



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహాదేవుని ఆలయంలో నిర్వహించే వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల పోస్టర్ ను మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులకు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన శివాలయాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హెచ్చరికలతో దిగొచ్చిన కేంద్ర మంత్రి

### అంబర్ పేట ఫ్లైఓవర్ ను సందర్శించిన కిషన్ రెడ్డి

### శివరాత్రి నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి



**అంబర్‌పేట, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** వారం రోజుల్లో అంబర్ పేట ఫ్లైఓవర్ ను ప్రారంభించకుంటే తాను కొబ్బరికాయ కొట్టి ఫ్లై ఓవర్ ను ప్రారంభిస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులకు అల్టిమేటం ఇవ్వడంతోనే కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మంగళవారం ఫ్లైఓవర్ సందర్శనకు వచ్చారని, శివరాత్రి నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గోల్నాక డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు ఎ.సురేష్ గౌడ్, అనంతుల అనిల్, భాస్కర్ గౌడ్, పాక ధర్మేందర్ తదితరులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తో కలిసి మాట్లాడారు.

గత ఆరేళ్లుగా అంబర్ పేట ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా వారి నుంచి సరైన స్పందన లేదన్నారు. వారం రోజులలోపు ఫ్లై ఓవర్ పై నుండి వాహనాలకు అనుమతించక పోతే ఎమ్మెల్యే ప్రారంభిస్తానని హెచ్చరించారని వారు తెలిపారు. దీంతో కేంద్రమంత్రి హడావిడిగా ఫ్లైఓవర్‌ను సందర్శించి శివరాత్రి నుంచి వాహనాలు అనుమతించడానికి నిర్ణయం తీసుకున్నారని వారు తెలిపారు. ఎమ్మెల్యే కారణంగానే అంబర్ పేట ఫ్లైఓవర్ పైనుంచి వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారని, ఈ విషయం ప్రజలకు వాహనదారులకు తెలుసునని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



వలిగొండ ఫిబ్రవరి 25(నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సెంటర్ నంబర్ 140 లో గల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఏర్పాటులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్థానిక తహసిల్దార్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం సోషలిజంతోనే సాధ్యం




### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**వలిగొండ, ఫిబ్రవరి 25(నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రపంచ ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం జిల్లా విస్తృత సమావేశం మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడుదారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.

ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశం నుంచి గెంటి వేస్తుంటే భారత ప్రధాని నరేంద్ర మోడీ వారితో సన్నిహిత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్తుండడం ప్రజలు ఏమని అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో పెట్టుబడుదారి దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టుల పాలనను కోరుకున్నారని అందులో భాగంగానే శ్రీలంక అధ్యక్షునిగా కమ్యూనిస్టు నాయకుడు దేశ అధ్యక్షుడు అయ్యారని గుర్తు చేశారు.

అందుకే భారతదేశంలో కూడా రాబోయే కాలంలో దేశాన్ని పరిపాలిస్తున్న పెట్టుబడుదారి విధానానికి కొమ్ముకాసే నాయకుపై ప్రజలు విసిగి పోయి కమ్యూనిస్టుల పాలన కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో దోపిడీ దౌర్జన్యాలకు పీడనలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన కోసం సాంఘిక అణిచివేతకు గురయ్యే ప్రజల తరఫున కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం సోషలిజమే మార్గమని కమ్యూనిస్టులు చేసే ప్రజాపోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా సిపిఎం అన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీలుగా పోటీ చేయాలనీ ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూర్గు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, వలిగొండ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేశం,దయ్యాల నరసింహా, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేశం, గుండు వెంకట నర్సు, కోట రామచంద్ర రెడ్డి, వనం ఉపేందర్, వలిగొండ మండల నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మెరుగు వెంకటేశం,దుబ్బ లింగం, కవిడే సురేష్, గర్దాసు నరసింహా, కళ్లెం సుదర్శన్ రెడ్డి, బూడిద మనమ్మ, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజేరియన్ ప్రసవాలు తగ్గించాలి

### నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు తప్పవు లిఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ పుష్ప



వికారాబాద్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్) ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు వైద్య ఆరోగ్య శాఖ సూచించిన నిబంధనలు తప్పనిసరి పాటించాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ పుష్ప వెల్లడించారు. ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య ఆరోగ్యశాఖ నిర్దేశించిన ప్రమాణాలను విధిగా పాటించాలని సూచించారు. పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ పుష్ప వికారాబాద్ జిల్లా కేంద్రానికి పర్యటించి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణతో, జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ వై. పవిత్రతో, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాసులతో సమావేశమై ఆరోగ్య కార్యక్రమాలను అనుసరించి సమీక్షించారు. అనంతరం ఈషా ప్రైవేట్ ఆసుపత్రి, అనంత మల్టీ స్పెషాలిటీ, మెడిక్యూర్ ఆసుపత్రి, తదితర ఆసుపత్రులకు పర్యటించి, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ను, ఆసుపత్రి స్థాయిని తనిఖీ చేశారు. ధరల పట్టిక, విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల పేర్లు, బయో మెడికల్ వేస్టేజ్ అమలు పద్ధతి, ఫార్మసీ విభాగం, ఆసుపత్రి పరిశుభ్రత, డయాగ్నొస్టిక్ విభాగంలో నిబంధన ప్రకారం స్కానింగ్ జరుగుతున్నాయా లేదా, ఓ.పి రికార్డు, ఐపీ రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రధానంగా శస్త్ర చికిత్సతో ప్రసవాలు జరగడానికి కారణాలు స్పష్టంగా రిజిస్టర్లో పొందుపరచాలని సూచించారు. సిజేరియన్ ప్రసవాలు తగ్గించాలని వెల్లడించారు. ఫైర్ సేఫ్టీ విధానంను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల పనితీరును పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. లోటుపాట్లు ఉన్న ఆరోగ్య అంశాలను సరి చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, రాష్ట్ర పర్యవేక్షణ అధికారులు సునీల్ రాజ్, అనిల్ నిరంజన్ రావు, వెంకట్రాంరెడ్డి, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం, డాక్టర్లు పాల్గొన్నారు.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com